క్లుప్తంగా

సీఎం జగన్‌ను ఆశీర్వదించాలి



మండవల్లి: రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. మండలంలోని పులపర్రులో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మండవల్లి: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. మండలంలోని చింతపాడు, శివారు దెయ్యంపాడు గ్రామాల్లో ఆయన గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల శాంతి కల్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు. స్వామి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

జగన్‌తోనే జనం



గుడ్లవల్లేరు: మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఏపీ ప్రజలు ఉన్నారని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం జాన్‌బెన్నీ పేర్కొన్నారు. గుడ్లవల్లేరులో గురువారం ఆయన ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోను జగనన్న ఒక్కరే అమలు చేస్తారన్నారు. కూటమి దొంగ చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మటం లేదని చెప్పారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, గుడివాడ అసెంబ్లీ అభ్యర్థి కొడాలి నానికి గెలిపించాలని కోరారు. పాస్టర్లు ముత్యాల జయరాజు, ఇమ్మానియేలు, ప్రభాకర్, రంగా ప్రసాద్ పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

కైకలూరు: ముస్లింల సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రఫీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) విజయాన్ని కాంక్షిస్తూ కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్డులో ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గాలిబ్‌బాబు, ఎస్‌డీ.బాషా, కలిదిండి రెహమాన్, గఫార్, అన్వర్, ఆసానిఖాన్, అబ్దుల్ కమల్ నజర్, అలీమ్, అమీర్, కరీం బాషా, బషీర్‌లైన్, మున్నా పాల్గొన్నారు.

నిమ్మకూరులో న్యాయవిజ్ఞాన సదస్సు



నిమ్మకూరు(పామర్రు): పామర్రు మండలం నిమ్మకూరులోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం)లో ఉన్న శక్తి సదన్‌లో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు, అక్కడి సౌకర్యాల పరిశీలన కార్యక్రమం జరిగింది. జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, 11వ అదనపు జడ్జి జి.సుబ్రమణ్యం, అడ్వొకేట్ సీహెచ్ ముసలయ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మచిలీపట్నం వారు శక్తి సదన్‌ను సందర్శించారు. అక్కడి వారికి ఆహారం, వసతి, సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో మహిళా ప్రాంగణం అధికారి డాక్టర్ ఎస్.జుబేదా పర్వీన్ పాల్గొన్నారు.

విద్యార్థినికి గాయాలు

పెనమలూరు: కానూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థినికి గాయాలు కావడంతో పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసుల కథనం మేరకు.. తాడిగడప శ్రీనివాసానగర్‌కు చెందిన సీహెచ్.అనూహ్య కానూరు పీవీపీ సిద్ధార్థలో ఎంబీఏ చదువుతోంది. ఆమె కాలేజీ ముగిసిన తరువాత బంధువు శ్రేష్టతో స్కూటర్‌పై ఇంటికి బయలుదేరారు. కాగా వారు కాలేజీ నుంచి కొద్ది దూరం రాగానే ఓ కారు వారి స్కూటర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కూటర్ వెనుక కూర్చున్న అనూహ్య కాలికి గాయమైంది. బాధితురాలిని పటమట ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

చంద్రబాబును నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న కొడాలి నాని

గుడివాడరూరల్/నందివాడ: ఆరు గ్యారంటీలు కాదు 100 గ్యారంటీలు ఇచ్చినా చంద్రబాబును నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. గుడివాడ, నందివాడ మండలాల్లోని పలు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఉదయం నందివాడ మండలంలోని పుట్టగుంట, పెదలింగాల, చిన లింగాల, చేదుర్తిపాడు, ఒద్దులమెరక, అంబేద్కర్‌నగర్, సాయంత్రం గుడివాడ మండలంలోని లింగవరం, మెరకగూడెం గ్రామాల్లో కొడాలి నాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాల్లో ఆయా గ్రామాలకు విచ్చేసిన నానికి పూల వర్షం కురిపిస్తూ గజమాలలతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం మహిళలు మంగళ హారతులు ఇచ్చి కొడాలి నాని విజయం తథ్యమన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పార్టీ నాయకులతో కలసి కొడాలి నాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ప్రజలందరూ ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబు చెప్పే అబద్ధపు మేనిఫెస్టోలను ప్రజలను నమ్మక గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించారన్నారు. చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేక రాష్ట్రంలో ఒక్క సీటు గెలిచే స్థితిలో లేని బీజేపీ నేతల కాళ్లు పట్టుకుని జనసేనతో కలసి పోటీ చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో చంద్రబాబు చెప్పే మాటలను ప్రజలను నమ్మవద్దని కొడాలి నాని సూచించారు. చంద్రబాబు, ఆయన



గజమాలతో ఎమ్మెల్యే కొడాలి నానికి స్వాగతం పలుకుతున్న నాయకులు

కొడుకు పప్పు నారా లోకేష్ ఇద్దరు ఓడిపోవడం తథ్యమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరో మారు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. గత ఐదేళ్లల్లో పలు సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రజలంతా జగన్ నామస్మరణలో ఉన్నారని, ఆయన మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. గుడివాడ నియోజకవర్గాన్ని ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని నాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ మట్టా నాగమణివిక్టర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీపీలు గద్దే పుష్పరాణి, పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యులు గోళ్ల రామకృష్ణ, కందుల దుర్గాకుమారి, వైఎస్సార్ సీపీ గుడివాడ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నాయకులు సూరపనేని కల్యాణ్, చిన్ని సత్య దుర్గాప్రసాద్, పర్వతనేని ఆనంద్, గిరి బాబాయ్, తోట రాజేష్, గంటా సురేష్, కొండపల్లి రంగారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, కలపాల నాగులు, బోడి సీతారామరాజు, లింగం సుందరరావు, కందుల నాగరాజు, కిరణ్,శాయిన నాగబాబు, కె.రవికుమార్, తోట నాగరాజు, శేఖర్, ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేణుగోపాల్, తెన్నేటి భాస్కరరెడ్డి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు

గుడివాడ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావాలని కోరుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఐదో వార్డుకు చెందిన యువత పార్టీలో చేరారు. నాయకులు యువతకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఐదో వార్డుకు చెందిన గంటా కుమారస్వామి, వెంపల గోపాల్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎల్ శివశేఖర్, కౌంతి రాంబాబు, నాగరాజు, లీలాకుమార్, సతీష్, సురేష్, మహేష్, శ్యామ్, శ్రీను, ఎ. భార్గవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చింతల భాస్కరరావు, కె. ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడి సెంటర్లో ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ సమక్షంలో వెంట్రప్రగడ, గుర్విందగుంట, దూళ్లవానిగూడెం గ్రామాల నుంచి బుధవారం రాత్రి టీడీపీ నుంచి సుమారు 150 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కైలే అనిల్ కుమార్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



పార్టీలో చేరిన యువతతో వైఎస్సార్ సీపీ నాయకులు



పెదపారుపూడిలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌కుమార్

వెంట్రప్రగడ గ్రామం నుంచి బళ్లా సుబ్రహ్మణ్యం, మరో 30 కుటుంబాలకు ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు.

గుడివాడ అభివృద్ధి కొడాలి నానితోనే సాధ్యం

గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గంలో అభివృద్ధి అనేది కేవలం ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వలననే సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంపీ నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణం అభివృద్ధి చెందలేదు, నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు అని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఆయన దీటైన సమాధానం ఇచ్చారు. 2007లో ఎమ్మెల్యే కొడాలి నాని హైదరాబాద్ పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల ఇళ్ల నిర్మాణం కోసం 74 ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ నాయకులు అదే స్థలంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టి వదిలివేస్తే.. తామే కట్టామని ఇప్పుడు చెప్పుకుంటున్నారన్నారు. ఏ విధమైన మౌలిక వసతులు లేని టిడ్కో ప్రాంతాన్ని రూ. 800 కోట్లతో తాగునీరు, డ్రెయిన్‌లు,



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

విద్యుత్, పొలాలు మెరకచేసి 8,912 గృహాలను నిర్మించి లబ్ధిదారులకు ఇచ్చిన ఘనత కొడాలి నానికే దక్కుతుందన్నారు. 1960లో తాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ తూములు పగిలి నీటి సమస్యలు ఏర్పడుతుంటే వాటి స్థానంలో పట్టణ వ్యాప్తంగా హెచ్‌డీ పైపులు వేయించిన ఘనత కొడాలి నానిదేనన్నారు. బస్టాండ్ అభివృద్ధి, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి తదితర కార్యక్రమాలు టీడీపీ నాయకులకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. ఈనెల 13వ తేదీన పేదలకు-పెత్తందార్లకు, మంచితనానికి-దోపిడీకి జరుగుతున్న ఎన్నిక అని ప్రజలు గ్రహించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బంగారు భవిష్యత్ కోసం జగన్‌ను గెలిపించుకోవాలి



పామర్రు ప్రచారంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత



వీరంకిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా

పామర్రు: బంగారు భవిష్యత్ కావాలంటే అందరూ కలిసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత అన్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు కె.స్వరూపరాణి, ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ శ్రీనాథ్‌రెడ్డి, ఏ రాకేష్, ఏ శ్రీహరి, డి.బాలవెంకటేశ్వరరెడ్డి, టీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా కోరారు. మండలంలోని వీరంకిలో గురువారం ఎంపీపీ కాసాని వేద సుప్రజ, సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కాసాని శ్రీను, పరసా శ్రీను, రాము పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటు

పమిడిముక్కల: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత అన్నారు. మండలంలోని కపిలేశ్వరపురంలో సర్పంచ్ బులా నాగమణి, ఎంపీటీసీ సభ్యులు మరీదు రాజ్యలక్ష్మి, కంచర్ల అంకకుమారితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఐనంపూడిలో..

ఐనంపూడి(పామర్రు): పామర్రు మండలం ఐనంపూడిలో వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రిచంద్రశేఖర్‌రావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌కు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచ్ భట్టు పరంజ్యోతి, నాయకుడు బీవీ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

భూషణగుళ్లలో..

భూషణగుళ్ల(పెదపారుపూడి): సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మళ్లీ పట్టం కడదామని వైఎస్సార్ సీపీ పార్టీ జిల్లా కార్యదర్శి మూల్పూరి హరిష, నాయకుడు సీనియర్ ఆల రమేష్‌లు అన్నారు. మండలంలోని భూషణగుళ్లలో వైఎస్సార్ సీపీ తరపున గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యురాలు చేబ్రోలు సుజాత, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ రాంబాబు పాల్గొన్నారు.

నేడు కైలే ఎన్నికల ప్రచారం

పామర్రు: మండలంలోని రిమ్మనపూడి, కొండిపర్రు, జుఝువరం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు గురువారం పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తెలిపారు. మంటాడ, హైడికొండలపాలెం, ఫత్తేలంక, అమీనపురం, వీరంకి గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్ జగన్ సంక్షేమాభివృద్ధికే జనం ఓటు



యువకులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన పాలేటి చంటి

గుడ్లవల్లేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుపరిపాలనలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సంక్షేమాభివృద్ధికే జనం ఓటు వేస్తున్నారని గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. గుడ్లవల్లేరు వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో గురువారం స్థానిక నెహ్రూనగర్, అంబేడ్కర్ నగర్, నీలకంఠేశ్వరపురం, జేమ్స్‌పేటలో యువకులు వంద మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చంటి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కసుకుర్తి బాబ్జి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, నాయకులు నరహరిశెట్టి కిశోర్‌నాయుడు, శాయన దుర్గాప్రసాద్, కొమ్మనబోయిన రవిశంకర్, గళ్లా అక్కయ్యనాయుడు, వీరాబత్తిన రవికుమార్ పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి



పామర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



పెదపారుపూడి మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



అనిల్‌కుమార్‌కు ఘన స్వాగతం పలుకుతున్న పెదసనగల్లు ఎస్సీకాలనీ వాసులు

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. స్థానిక 17, 18 వార్డుల్లో ఎమ్మెల్యే గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ చేరాలంటే జగనన్న పాలన మళ్లీ రావాలన్నారు. పేదల ఆర్థికాభివృద్ధి జగన్ వలనే సాధ్యం అవుతుందన్నారు. గత ఐదేళ్లుగా ప్రతి ఒక్క లబ్ధిదారుడికీ అర్హతే ప్రామాణికంగా పథకాలను అందించామన్నారు. అదేవిధంగా కుల, మత, ప్రాంత, పార్టీ అని తేడాలు లేకుండా అందరూ సంక్షేమ పథకాలు అందాలంటే రాష్టానికి సీఎంగా జగన్ మోహన్‌రెడ్డి రావాలన్నారు. ప్రజలను మోసం చేసే విధంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబు ఎన్ని కుయుక్తులు, కుట్రలు చేసినా కూటమి గెలవడం అసాధ్యమన్నారు. జగనన్న ముందు ఏ కూటమీ నిలువ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ జగనన్న పక్షాన నిలబడి గెలిపించుకోవడం ఖాయమన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించేందుకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు జగదీష్ సతీమణి కైలే అమృత, జెడ్పీటీసీ సభ్యురాలు కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ, రత్నకుమారి, ఆర్బీకే మండల అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు డి.బాల వెంటేశ్వరరెడ్డి, ఎస్.సాంబిరెడ్డి, ఎ.రాకేష్, బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, బి.అప్పిరెడ్డి, ఎ.శ్రీహరి, కాకర్ల వెంకటేశ్వరరావు, మర్రెడ్డి అంజిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

పెదపారుపూడి: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు మండల కేంద్రమైన పెదపారుపూడిలో గురువారం ఉదయం ఏడు గంటలకే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతో చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లనుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిని పేదలకు అందకుండా అడ్డుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉండి సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, మార్కెట్ యార్డు చైర్మన్ తుమ్మల ఉషారాణి, వైస్ ఎంపీపీ పానుగుమాటి రజని, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, నాయకులు ఆల రమేష్, మూల్పూరి చంద్రశేఖర్, కోటేశ్వరరావు, సువర్ణరాజు, నాగరాజు, శారాబందీ, బాలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

మొవ్వ: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మొవ్వ మండలం అయ్యంకి, పెదసనగల్లు, భట్లపెనుమర్రు, బార్లపూడి, కోసూరు, పాలంకిపాడు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామగ్రామాన ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును రెండు ఫ్యాన్ గుర్తులపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్‌రావును గెలిపించాలన్నారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



ఉనికిలిలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి



శ్రీహరిపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

మండవల్లి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు చిన్న కోడలు దూలం స్వాతి కోరారు. మండలంలోని మణుగునూరులో వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి గురువారం ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.

కలిదిండిలో..

కలిదిండి: ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కోడలు శ్రీఅనుపమ సున్నంపూడి, దుంపలకోడుదిబ్బ గ్రామాల్లో గురువారం పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శ్రీహరిపురంలో..

ముదినేపల్లి రూరల్: సంక్షేమ సారథి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అందరూ మద్దతుగా నిలవాలని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మండలంలోని శ్రీహరిపురంలో వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మోడల్ పోలింగ్ బూత్ పరిశీలన

తోట్లవల్లూరు: బొడ్డపాడు ఎంపీయూపీ పాఠశాల్లో ఏర్పాటు చేసిన మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పామర్రు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవి గురువారం పరిశీలించారు.



గ్రామంలోని ఐదో నంబరు పోలింగ్ బూత్‌లో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటంతో మోడల్ పోలింగ్ స్టేషన్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ సత్యనారాయణ, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

కైకలూరు: నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే సతీమణి వీరాకుమారి పార్టీ శ్రేణులు కైకలూరు 1, 2 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.హమీద్, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎంపీటీసీ సభ్యురాలు బోడిచర్ల స్వాతి, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, నాయకులు ఉండ్రమట్ల ఏసు, పంజా నాగు, సమయం వీరాంజనేయులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్సీ పరామర్శ

మండవల్లి: మండలంలోని చింతపాడులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన నబిగారి రాంబాబు తీవ్ర గాయాలపాలై చికిత్స కోసం కైకలూరు ప్రభుత్వాస్పత్రిలో చేరాడు. దీంతో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ స్పందించి ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రుడిని పరామర్శించి వైద్యం కోసం అతడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన

నున్న(విజయవాడరూరల్): టీటీడీ ఆర్థిక సహకారంతో హిందూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ నిర్మించిన నున్న (బోడపాడు) గంగానమ్మ అమ్మవారి తిరునాళ్ల రెండవ రోజు గురువారం దేవస్థానంలో విశ్వశాంతిని కాంక్షిస్తూ మహిళలు లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తిరుప్పావై సేవ (అన్న కూటోత్సవం) తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం పంచహారతులు, చతుర్వేద పారాయణ, శ్రీ పద్మావతీ సమేత వెంకటేశ్వరస్వామి, పార్వతీ పరమేశ్వరుల దివ్యశాంతి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.